విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 21, మార్చి - 2024 4 పేజీలు

రాజేష్ ఇంటింటి ప్రచారంతో కార్యకర్తలు,అభిమానులలో పెరిగిన ఉత్సాహం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు, యువ నాయకుడు ఇంటూరి రాజేష్ ఇంటింటి ప్రచారంతో కందుకూరు తెదేపా కార్యకర్తలు, రాజేష్ అభిమానుల్లో ఒక్కసారిగా జోష్ పెరిగింది. బుధవారం సాయంత్రం పట్టణంలోని సుల్తాన్ మొహిద్దిన్ నగర్‌లో రాజేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు వేలాదిగా ఆయన వెంట నడుస్తూ, హారతులు పడుతూ, రాజేష్ పై అభిమాన చందన పూల వర్షం కురిపించారు. తొలుత రాజేష్ కోటేశ్వర టాకీస్ లో ఉన్న దివంగత మున్సిపల్ చైర్మన్ కల్లూరి కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సుల్తాన్ మోహిద్దీన్ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించి, స్థానికులతో మాట మంతి కలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న, పెద్ద వయోభేదం లేకుండా

మహిళా మణులు, రాజేష్ అభిమానులు అసంఖ్యాకంగా పాల్గొని, రాజేష్ జిందాబాద్ అంటూ హృద్యంగా స్వాగతం పలకడం విశేషం .

భక్తులకు నాణ్యమైన సేవలు అందిద్దాం

- కొండబిట్రగుంటకు 30 ప్రత్యేక బస్సులు

- డిపో మేనేజర్ శ్రీనివాసులు

విశాలాంధ్ర - కావలి : కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయు భక్తులకు విశేషమైన, నాణ్యమైన సేవలు అందించి వారి మన్ననలతో పాటు స్వామివారి కృపకు పాత్రులు కావాలని కావలి ఏపీయస్ ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు కోరారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో సిబ్బంది, కార్మికనాయకులకు విడి విడిగా సమావేశాలు నిర్వహించి తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఆర్టీసీ పరంగా అందించవలసిన సేవలు, ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఘనంగా ప్రారంభమైన కొండబిట్రగుంట శ్రీప్రసన్నవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు శుక్ర, శని, ఆది వారాలలో అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశమున్నందున 30 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కావలి, ముంగమూరు తోటలు, అల్లూరు, కొండబిట్రగుంట రైల్వేగేట్ ల వద్ద ప్రత్యేకంగా శిబిరాలు ఏర్పాటుచేసి, వాలంటీర్లు, మెకానికల్ సిబ్బందితో పాటు ఆర్టీసీ సెక్యూరిటీ కానిస్టేబుళ్లు ప్రయాణికులు, భక్తులకు సహకరించేందుకు అందుబాటులో ఉంటారని, అక్కడ భక్తులకు త్రాగునీరు, కుర్చీలు ఏర్పాటుచేయాలని వివరించారు. ఆ మూడు రోజులు 24 గంటలు బస్సులు నడపాలని, ఎలాంటి అసౌకర్యం కలుగకుండా వ్యవహరించాలని, భక్తులు రోడ్డు దాటే సమయంలో వాలంటీర్లు ఎలాంటి ప్రమాదం

2

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-ముత్తుకూరు : మే నెల 13వ తేదీన నిర్వహించే సార్వత్రిక ఎన్నికల కొరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులను జిల్లా కలెక్టర్ హరి నారాయణ బుధవారం సాయంత్రం పరిశీలించారు. మండల కేంద్రంలోని ఈదురు ఈశ్వరమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన 10 పోలింగ్ కేంద్రాలను ఒక్కొక్క గదిని నిశితంగా పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముత్తుకూరు మండల కేంద్రంలో ఒకే చోట పది పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. ఒకే చోట నాలుగు లేదా ఐదు పోలింగ్ కేంద్రాలు ఉన్నచోట ఎన్నికల కమిషన్ ఓటర్ అసిస్టెంట్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సెంటర్ వద్ద అక్కడికి వచ్చే ఓటర్లకు కావలసిన సమాచారాన్ని ఈ సెంటర్ అందజేస్తుందన్నారు. ఎక్కువసేపు క్యూలో ఓటర్లు నిలబడకుండా ఉండేందుకే ఎక్కువ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అలాగే వేసవి కాలంలో ఎన్నికల జరుగుతున్నందున ఈ సెంటర్లలో మంచినీటి ఏర్పాట్లు, ఎండ తగలకుండా షామియానాలను కూడా ఏర్పాటు చేయడం

జరుగుతుందన్నారు. ముత్తుకూరు కమర్షియల్ ప్రాంతం అయినందున ఇతర ప్రాంతాల వారు కూడా ఇక్కడ అధికంగా ఉన్నదని ఇక్కడ సెంటర్లు పెరిగాయి అన్నారు. అలాగే బిఎల్ఓ లకు కూడా సూచనలు కలెక్టర్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గం ఎన్నికలరిటర్నింగ్ అధికారి చిన్న ఓబులేసు, మండలఎన్నికల నియమావళి అధికారి లక్ష్మణ కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డానియల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే మా బలం :ఎమ్మెల్యే మేకపాటి

- సంక్షేమాభివృద్ధికి జగనన్నను మళ్ళీ ఆశీర్వదించండి

విశాలాంధ్ర-అనంతసాగరం : జగనన్న ప్రభుత్వంలో ప్రతి అడుగు ప్రజా సంక్షేమం కోసం ముందుకు సాగిందని, ఇలాంటి సంక్షేమ పాలన మళ్లీ కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగా ప్రజలందరూ ఆశీర్వదించాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహిస్తున్న విజయాభవయాత్ర బుధవారం అనంతసాగరం మండలం కె వడ్డీపాళెం, కొత్తపల్లి, కాకూరువారిపల్లి,వెంగమనాయుడు పల్లి, కచిరిదేవరాయపల్లి గ్రామాలలో నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధలు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు ఇస్తూ పూలు చల్లుతూ ఆప్యాయంగా ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ఎమ్మెల్యే మేకపాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రజలతో ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతూ సంక్షేమాభివృద్ధిలో రాష్ట్ర ప్రజలకు అన్ని విధాలుగా మేలు చేకూర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దగ్గుతుందని అన్నారు. పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి గడపలోనూ ఆరోగ్య భసరాను షందించారని, రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆర్థికంగా, సామాజికంగా నిలదొక్కుకోవాలనే సమున్నత లక్ష్యంతో ముందుకు సాగారన్నారన్నారు. ఐదేళ్లలో జగనన్న సంక్షేమాన్ని అందుకున్న ప్రతి ఒక్కరూ ప్రజలకు చేసిన మేలు, సంక్షేమాన్ని

2

తెదేపా నుండి వైసీపీలో చేరిన పలువురు ముఖ్యనేతలు

విశాలాంధ్ర-గుడ్లూరు :కందుకూరు నియోజకవర్గ వైయస్సార్ సిపికి పట్టుకొమ్మగా వున్న గుడ్లూరు మండలంలో మరింత బలం చేకూరింది అని అనుకోవడం అంటే అతిశయోక్తి కాదు. బుధవారం కందుకూరు నియో జకవర్గ వైయస్సార్ సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ నాయకత్వం ను బలపరుస్తూ స్వర్ణాజిపురంకు చెందిన తెలుగు దేశం పార్టీ మాజీ ఎంపిపి చీర్ల మాల కొండయ్య తన కుటుంబ సభ్యులతో సహా తెదేపా ను వీడి మధుసూదన్ సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ బి సి నేతలను జగన్మోహన్ రెడ్డి ప్రోత్సాహిస్తున్న తీరుకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. మంచి మనిషి బుర్రాను గెలిపించి జగనన్న కు బహుమతి గా ఇద్దామని అన్నారు. అదేవిధంగా ఇదే మండలానికి చెందిన సీనియర్ తెలుగు దేశం నాయకులు మాజీ సర్పంచి, సింగిల్ విండో ప్రెసిడెంట్, చెమిడిద పాడు సమితి వైస్ ప్రెసిడెంట్ గా అనేక పదవులు సమర్థవంతంగా నిర్వహించిన ఉప్పలపాటి జాలంరాజు బుర్రా మధుసూదన్ యాదవ్ సమక్షంలో వైసీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి మధుసూదన్ యాదవ్ పార్టీ కండువాలు కప్పి ఆత్మీయ ఆహ్వానము పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం అభివృద్ధి మరింతగా ప్రజలకు చేరువ కావాలంటే జగనన్న సుపరిపాలన మరలా రావాలి అని అన్నారు అందుకు గౌరవనీయులైన అనుభవం ఉన్న మీలాంటి సీనియర్ నాయకులు తోడ్పాటు అవసరం వుంది అని అన్నారు. మీ సేవలను పార్టీ గుర్తించి తగిన విధంగా ఉపయోగించుకుంటుంది అని తెలిపారు. ఇదే ఒరవడి మండలంలో కొనసాగితే వైయస్సార్ సిపి జెండా ఎగరడం నల్లేరు మీద నడకే అంటున్నారు. తెలుగు దేశం పార్టీ వీడిన వైయస్సార్ సిపి లో చేరినవారిలో చిత్తారి పుల్లయ్య, మాల్యాద్రి తదితరులు ఉన్నారు.

మొన్న టీడీపీ. ..నిన్న వైసీపీ..ధనార్జన పెత్తనమే ప్రధాన లక్ష్యం.?

మండలంలో భలే రంజుగా వన్ డే పాలిటిక్స్..!

విశాలాంధ్ర - ఉలవపాడు : సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న వేళ మండలంలో రాజకీయ పరిణామాలు కొత్త పుంతలు తొక్కుతూ ఔరా అనిపిస్తున్నాయి ఈరోజు తెలుగుదేశం పార్టీ తర్వాతి రోజే వైసీపీలో చేరుతున్నటువంటి పలు సంఘటనలు రాజకీయ విశ్లేషకులను సంభ్రమాశ్చర్యానికి గురి చేస్తున్నాయి అదే కాక ప్రజలను ఓటర్లను మభ్యపెట్టే కార్యక్రమంలో భాగంగా కొత్త విధానానికి తెర తీశారు తమ పార్టీకి చెందిన

కార్యకర్తలకి తిరిగి కండవాలు కప్పుతూ ఇరు పార్టీలు తమకు అత్యధిక మద్దతు వస్తుంది అని ఓటర్లను నమ్మించే ప్రయత్నంలో అపహాస్యం అవుతున్నారు.అది అలా ఉంటే కందుకూరు వైసీపీ అభ్యర్థి గా బీసీ ప్రకటించడం తో జీర్ణించుకోలేని అగ్ర వర్ణానికి చెందిన కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బిసి అభ్యర్థి అయిన బుర్రా స్థానిక నాయ కులను కలిసేందుకు ఉలవపాడు వచ్చి అగ్ర సామాజిక వర్గానికి చెందిన ఒక మధ్య శ్రేణి నాయకుడు ని కలిసేందుకు వారి ఇంటికి వచ్చిన సమయంలో రాజుపాలెం కి చెందిన ఒక చోటా నాయకుడు మండల కేంద్రంలో పార్టీ పదవిలో ఉన్న చెల్లుబాటు కానీ నాయ కుడు బీసీలకు బడుగు బలహీన వర్గాలకు పెత్తనం ఇస్తే సహించమని అల్టిమేటం జారీ చేశారు. అన్న సమా చారంతో మండల కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది.ఇప్పుడు బుర్రా పనితీరు కూడా దానిని మరిం త బలాన్ని చేకూరుస్తున్నాయని పలువురు నేతలు అంతర్మథనంలో పడిపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయాలు వేడెక్కుతున్నాయి.

భక్తులకు నాణ్యమైన సేవలు అందిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

జరుగకుండా సహకరించాలని కోరారు. బ్రహ్మోత్సవాల విజయవంతానికి తమవంతు పాత్ర పోషించాలని సిబ్బందిని కోరారు. సౌకర్యవంతమైన , సురక్షితమైన సేవలు అందించేందుకు తమ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, కావున కొండబిట్రగుంట తిరునాళ్లకు వచ్చే భక్తులు తమ బస్సులలోనే ప్రయనించాలని, అక్రమవాహనాలలో ప్రయాణాన్ని నివారించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కె వి ఆర్ బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) యస్కె ఖాజామోహిద్దీన్, డిపో మార్కెటింగ్ ఏక్సిక్యూటివ్ డి రవిప్రకాష్, సూపర్వైజర్లు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే మా బలం :ఎమ్మెల్యే మేకపాటి

(మొదటి పేజీ తరువాయి)

అందరికి వివరించాల్సిన బాధ్యత తీసుకోవాలని, మళ్లీ మనందరి సంక్షేమ ప్రభుత్వం వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రజలకు చేసిన మంచిని వివరించి ఓట్లు అడిగే ధైర్యం ఒక్క జగనన్నకే ఉందని, హామిలన్ని మరచి ప్రజలను ఓటు బ్యాంకుగా మాత్రమే భావించే ఇవేమి అర్థం కావని, రానున్న 2024 ఎన్నికలల్ మళ్లీ వారికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ప్రజలపై ఉందని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ గ్రామల పరిధిలో విద్యాభివృద్ధి కోసం 8వ తరగతి విద్యార్థులకు 47 మంది రూ.15.51 లక్షల విలువైన ట్యాబ్ లు అందచేశారని, జగనన్న లే అవుట్ కింద రూ.91.80 లక్షలు, స్వంత స్థలాలు కలిగిన వారికి రూ.21.60 లక్షలు అందచేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలందరి ఆశీర్వాదంతో తమ కుటుంబం ఆత్మకూరు నియోజకవర్గాన్ని సర్వతోముఖాభివృద్ధి కోసం సిద్దంగా ఉన్నామని, రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదిస్తే జగనన్న సారధ్యంలో మీ అందరూ మెచ్చేలా అభివృద్ధి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే మేకపాటి పేర్కొన్నారు.

టిడిపి సునామీ సృష్టించబోతోంది టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఏపీలో తెలుగుదేశంపార్టీసునామీసృష్టించబోతుందని అత్యధిక సీట్లతో అధికారంలోకి రాబోతుందని నెల్లూరులో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ధీమా వ్యక్తం చేశారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన స్పష్టం చేశారు15వ డివిజన్ పర్యటించిన ఆయనగడపగడపకు వెళ్లిపొంగూరునారాయణఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే నెల్లూరుస్మార్ట్ సిటీగా రూపుదిద్దుకుంటుందని హామీఇచ్చారునెల్లూరు సిటీ నియోజకవర్గంలో టిడిపి హయాంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారుదోమలతో నగర ప్రజలు అల్లాడిపోతున్నారని టిడిపి అధికారంలోకి రాగానే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను కంప్లీట్ చేస్తామని వెల్లడించారు.ప్రతి ఒక్కరూ టిడిపిఅభ్యర్థులనుఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారుఅంచురి జానకి శ్రీనివాసులునాయుడుఆకులహనుమంత్ రావు,గిధాలూరుశ్రీనివాసులు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు

కెవి రత్నంకు నివాళులర్పించిన ఆదాల, వేణుంబాక, కొండ్రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రముఖ విద్యావేత్త, స్నేహశీలి రత్నం విద్యాసంస్థల ఫౌండర్ కె.వి రత్నం బుధవారం ఆకస్మిక మరణం చెందారు. ఈ నేపథ్యంలో నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి 18వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ పరిధిలోని హరనాథ పురంలోని కె.వి రత్నం నివాసానికి చేరుకొని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అదేవిధంగా నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయ సాయిరెడ్డి, నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నగర వైసీపీ అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచలరెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి తదితరులు కె.వి రత్నం పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఎందరో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించిన ప్రముఖ విద్యావేత్త కె.వి రత్నం మరణించడం అత్యంత బాధాకరమని వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. కె.వి రత్నం కుమారులైన కే వేణుగోపాల్, డాక్టర్ కే కిషోర్ లను ఓదార్చి వారికి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కె.వి రత్నం పార్థివ దేహానికి నివాళులర్పించిన వారిలో స్థానిక కార్పొరేటర్ టి అశోక్ కుమార్, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ దారా వంశి తదితరులు ఉన్నారు.

ఇంటూరి సౌజన్యకు ఘన స్వాగతం పలికిన 21 వార్డు ప్రజానీకం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణము 21 వ వార్డు పడమటి మంగళ పాలెం ప్రాంతాలలో శంఖారావం కార్యక్రమంలో భాగంగా కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంచుతూ ఇంటింటి ప్రచారం చేశారు. జగన్మోహన్ రెడ్డి పాలన ఇంత దుర్మార్గంగా, ఉంటుందనుకోలేదమ్మా, ధరలు, చార్జీలు ఈ రకంగా పెంచడం ఏంటి, మా పిల్లలు చదువుకొని కూడా ఉద్యోగాలు లేక ఇంటి దగ్గర ఖాళీగా ఉంటున్నారు వార్డు మహిళలు వాపోయారు..ముఖ్యంగా వైసీపీ నేతలు కక్షగట్టి పింఛన్లు తీసివేశారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి చెబుతున్న సంక్షేమ పథకాల్లో సగం కూడా అందడం లేదని సౌజన్య కి చెప్పుకొని బాధపడ్డారు.రాబోయే ప్రభుత్వంలో ఇంటూరి నాగేశ్వరరావు ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తారని, జగన్మోహన్ రెడ్డి అనే దుష్టుడి పాలన నుంచి విముక్తి కలగాలంటే ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాల్సిన అవసరం ఉందని సౌజన్య గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పాకల మల్లికార్జున, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, వార్డు మహిళలు నాదెండ్ల సబ్బులు, నాదెండ్ల లక్ష్మీరాజ్యం, పాకల రమాదేవి భాగ్యలక్ష్మి మరియు పట్టణ మహిళా నాయకులు వార్డు నాయకులు రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, సంగా పాండురంగారావు, స్వర్ణ సుబ్బారావు స్వర్ణ నాగరాజు స్వర్ణ తిరుమలరావు, నాదెండ్ల శ్రీనివాసులు, నాదెండ్ల కోటేశ్వరరావు, పేర్లమిట్ట శ్రీనివాసులు, నాదెండ్ల మధు, పథకమూరి వరప్రసాదరావు, సుబ్బారావు అద్దంకి, దాసరి సుబ్బరాయుడు, మహేష్ ముక్కాలా, దండు నాగేశ్వరరావు, గుమ్మ శివ, పాలెపు వెంకటేశ్వర్లు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు...

సరిహద్దు రవాణా శాఖ చెక్ పోస్టు మూసివేత

విశాలాంధ్ర - తడ : ఆంధ్ర తమిళనాడు సరిహద్దు ప్రాంతమైన భీములవారిపాలెం వద్ద దశాబ్దాలు పాటుగా ఉన్నటువంటి రవాణా శాఖ తనిఖీ కేంద్రం మూతపడింది ఆన్లైన్ లావాదేవులు ప్రారంభం కావడంతో సరిహద్దు చెక్ పోస్ట్ అవసరం లేదని ఏపీ ప్రభుత్వం నిర్ణయించి రవాణా శాఖ చెక్ పోస్ట్ సిబ్బందిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు తడ చెక్ పోస్ట్ నుండి కూడా రవాణా శాఖ కార్యాలయానికి సిబ్బందిని బదిలీ చేయడంతో పాటు తనిఖీ కేంద్రంలో ఉన్న సామగ్రిని కూడా బుధవారం గూడూరు రవాణా శాఖ కార్యాలయానికి తరలించినట్లు తెలుస్తోంది . రవాణా శాఖ అధికారులు ఆర్టీవో చెక్పోస్ట్ మూత వేయబడింది అంటూ బోర్డును ఏర్పాటుచేశారు.

బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రచారంలో ఉప్పొంగే ఉత్సాహంతో ఉప్పు చెరువు పార్టీ శ్రేణులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :స్థానిక 3వ సచివాలయం ఉప్పు చెరువు లో వైయస్సార్ సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు సాయంత్రం ప్రతి ఒక్కరినీ కలిసి నవరత్నాల సృష్టి కర్త జగన్మోహనుడు మెచ్చి పంపించిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బుర్రా మధుసూదన్ యాదవ్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు . జగనన్న ద్వారా ఎప్పుడూ ఎరుగని లబ్ది పొందామని సంతోషం వ్యక్తం చేస్తూ ఉప్పు చెరువు కాలనీ వాసులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. పేదల పాలిట పెన్నిధిగా వచ్చిన నిన్ను గెలిపించడం మా భాధ్యత అని కాలనీ ప్రజలు అందరూ ముక్తకంఠంతో అంటున్నారు .ఆరోగ్య సురక్ష, ఆసరా తోడు చేయూత అమ్మ ఒడి నాడు నేడు కార్యక్రమాల వల్ల మాకు ఎంతో మేలు చేకూరుతుందని అని చెప్పారు. ఈసందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ముందుకు సాగారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు రాష్ట్ర నాయకులు గణేషం గంగిరెడ్డి జిల్లా నాయకులు డిసిహెచ్ మాలకొండయ్య రేణమాల అయ్యన్న సచివాలయం కన్వీనర్ పెయ్యల వెంకట రమణయ్య యాదవ్ తలారి ప్రసన్న కుమారి పి.పరిశుద్దరావు, నగళ్ళ నారయ్య షేక్ మస్తాన్ వలీ జి. మాధవ రెడ్డి, సంఘా నరశింహం, షేక్ బికారి బిరుదులు సంధ్యారాణి కామాక్షి నాయుడు ఉచ్చులూరి రవీంద్ర సూరపోగు రాజశేఖర్ ఈశ్వరమ్మ నాగూర్ యడ్ల మాధవరెడ్డి చుండి ఈశ్వర రావు పోటు శ్రీను యన్ శ్రీకాంత్, షేక్ వలీ, షేక్ మస్తాన్, రియాజ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు ఉప్పు చెరువు పార్టీ నాయకులు జగనన్న,బుర్రా మధుసూదన్ యాదవ్ చిత్ర పటాలను బహుకరించారు

అంబేద్కర్,కాన్షీరాం విగ్రహలకు బీఎస్పీ నేతల నివాళి

విశాలాంధ్ర - రాపూరు : రాపూరుమండలం తానం చర్ల గ్రామం ప్రధాన కూడలి నందు ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కాన్షిరాం విగ్రహాలకు బీఎస్పీ నేతలు నివాళులర్పించారు. మూడు సంవత్సరాల క్రితం మహనీ యుల విగ్రహాలను ప్రతిష్టించారని కోటయ్య తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలుగన్న నిజమైన రాజ్యాన్ని మహనీయులు తీసుకురావడం, అదే క్రమంలో దేశవ్యాప్తంగా బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వచ్చేంతవరకు ప్రతి బహుజనుడు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రాబోయే రోజుల్లో మనువాది పార్టీలకు దీటుగా పార్టీని ముందుకు తీసుకుపోతారని బహుజనులకు ,మైనారిటీలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు, గ్రామ పెద్దలు సుధాకర్, పెం చలయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి ప్రచారానికి శ్రీకారం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ప్రచారానికి శ్రీకారంచుట్టారు. ఎన్నికల బరిలోకిదిగారు. ప్రచారంలోకిముందుకి దూసుకొని వెళ్ళిపోతున్నారు. అందులో భాగంగా కావలినియోజకవర్గంలోని అల్లూరు మండలంలో చుక్కాటి దెబ్బ, గాలిదెబ్బలు సంఘం కోనాటి రెడ్డిగుంట తదితర కాలనీల్లో మాజీఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ప్రచారం చేశారు. ఆయనతో పాటువారి బంధుమిత్రులు శ్రేయోభిలాషులు నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ జనం నడిచారు. కాలనీలో తిరుగుతూ ప్రతి గడప వద్దకువెళ్లి ఆఖరిసారిగా ఎన్నికల బరిలో దిగుతున్నారని తనను ఆశీర్వదించాలని తనకుమద్దతు తెలియజేయాలని కాలనీవాసులను కోరారు. ప్రజలంతా కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డికి అండగా ఉండి తాము గెలిపించుకుంటామని బహిరంగంగానే చెబుతున్నారు. భారీజనసంద్రం మధ్య ప్రచాం కార్యక్రమం జోరుగా సాగిపోతోంది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు. అయితే తాను ఏ పార్టీ నుంచి పోటీ చేస్తాను అనే విషయాన్ని విష్ణువర్ధన్ రెడ్డి ఇంకా స్పష్టంగా ప్రజలకు తెలియజేయలేదు. ఏది ఏమైనా తాను మాత్రం పోటీలో మాత్రం తప్పనిసరిగా ఉంటానని మాత్రం విష్ణువర్ధన్ రెడ్డి ప్రచారం చేస్తున్నారు. విష్ణువర్ధన్ రెడ్డి గనక కచ్చితంగా పోటీలో ఉన్న పక్షంలో తెలుగుదేశం వైసిపి ఇరు పార్టీలకు చెక్ పెట్టగల సమర్థత గల వ్యక్తి విష్ణువర్ధన్ రెడ్డి అని చెప్పవచ్చు.

నేదురుమల్లి గెలుపు కోసం పెంచల కోనలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -రాపూరు : వెంకటగిరి నియోజక వర్గ అభ్యర్థిగా నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని గెలిపించాలని ప్రచారానికి శ్రీకారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన పెనుశిల లక్ష్మీనరసింహని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాపూరు మండల మాజీ వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్, రాపూరు మండల నాయకులు పాపకన్ను మధుసూదన్ రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ రెడ్డి, దుగ్గిరెడ్డి నారసింహరెడ్డి బొడ్డు మధు సూదన్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు లోని మద్దిల మడుగు సమీపంలో వెలసి యున్న మహావిష్ణువు అయ్యప్ప స్వామి దేవస్థానంలో బుధ వారం సందర్భంగా అయ్యప్ప స్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు రాము స్వామి వేదమంత్రాల నడుమ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పాలకవర్గ కమిటీ తెలియజెస్తూ ప్రతి బుధవారం అయ్యప్ప స్వామికి, ప్రతి శుక్రవారం శ్రీఆది మహాలక్ష్మి దేవికి,ప్రతి శనివారం మహావిష్ణువు కు,ప్రతి మంగళ వారం సుబ్రమణ్యం స్వామికి, అభయాంజనేయునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భక్తులు స్వామి వార్ల అభిషేకాలు, ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామి,అమ్మవార్ల కృపా కటాక్షాలు పోందగలరని ఆలయ కమిటి తెలియజేసింది.

ఓటరు అవగాహన.. మొక్కలు నాటిన సబ్ కలెక్టర్ విద్యాధరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఓటరు అవగాహన కార్యక్రమములో భాగంగా కందుకూరు ఎన్జీవో హెూం నందు సబ్ కలెక్టర్ విద్యాధరి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ తో పాటు, కాబోయే ముందు తరాల ఓటరుకు ఓటు హక్కు ప్రాధ్యాన్యత ను తెలియచేయడానికి ఈ కార్యక్రమమును కందుకూరు నియోజకవర్గ ములోని అన్ని పోలింగ్ కేంద్రములలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించుతున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి టౌన్ ప్లానింగ్ అధికారి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు .

లక్షలు ఖర్చుపెట్టి కట్టారు.. లక్షణంగా వదిలేశారు

- నిరుపయోగంగా దోబి ఘాట్
- పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- మందుబాబులకు నిలయంగా దోబి ఘాట్



విశాలాంధ్ర-కొండాపురం: ఒకటికి రెండుసార్లు దోబీ ఘాట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. మొదటిసారి ధోబి ఘాట్ నిర్మాణానికి లక్ష రూపాయలు మంజూరు చేశారు. ఆ నిధులు సరిపోకపోవడంతో రెండోసారి బీసీ కార్పొరేషన్ ద్వారా ఏకంగా రూ. ఐదు లక్షలు నిధులు మంజూరు చేశారు. ఆ నిధులతో కొండాపురంలో దోబీ ఘాట్ నిర్మాణం పూర్తయింది. అయితే నిర్మించిన ఈ దోబి ఘాట్ గత ఎనిమిది ఏళ్లకు పైగా నిరుపయోగంగా ఉంది. కొండాపురం గ్రామంలో 60 కుటుంబాల వారు రజక వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్నారు. రజకులు ఒక్కరు కూడా బట్టలు శుభ్రపరిచేందుకు ఈ దోబి ఘాట్ ను ఉపయోగించుకున్న సందర్భం లేదు. అధికారులు మాత్రం నిర్మాణం పూర్తయిన తర్వాత రజకులు దీని ఉపయోగిస్తున్నారా లేదా అని పట్టించుకున్న నాథుడే లేడు. దీంతో దోబి ఘాట్ చుట్టూ కంప తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. పరిసర ప్రాంతాలు ముందు బాబులకు అడ్డాగా మారిపోయాయి. బట్టలు శుభ్రపరిచేందుకు నిర్మించిన తొట్లన్నీ మందు సీసాలతో నిండిపోయాయి. కొంతమంది విమర్శకులు మాట్లాడుతూ ఇందు కొరకు ఖర్చు చేసిన రూ. ఆరు లక్షలు రక్షిత మంచినీటి సరఫరా కు ఖర్చు చేసి ఉంటే బాగుండేదనిబాగుండేదని అంటున్నారు ఇదిలా ఉంటే ధోబి ఘాట్ సంబంధించి విద్యుత్ మోటార్ విద్యుత్ వైర్లు పైప్ లైన్లు మొత్తము సామాగ్రి అడ్రస్ లేకుండా పోయాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి దోబి ఘాట్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

ఎన్ఆర్ఐ భవనంలో అన్నదాన వితరణ ప్రారంభం

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మండలం కొండ బిట్రగుంటలో ప్రవాస భారతీయులు బచ్చు కృష్ణ కుమార్ సంధ్య దంపతులు వారి సోదరీమణి బచ్చుఅమర ్ఞపకార్థం కోటిరూపాయలవ్యయంతో నిర్మిం చిన నిత్యఅన్నదానసత్రం శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారంనుండి సేవలుప్రారంబించింది వంద లాది మందిభక్తులు పేదలు సంతృప్తిగాభోజనంచేస్తున్నారు విశాలమైన భోజన వసతి గృహాన్ని నిర్మించినదాతలకుభక్తులు అభినందనలుతెలుపుతున్నారు కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన అన్నదానసత్రం పరిపాలన భవనాల ద్వారా ఇక నుంచి నిరంతరసేవలు కొనసాగుతాయని ఆలయపాలకమండలిచైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి, ముఖ్యకార్యనిర్వహణాధికారి ఆరవరాధాకృష్ణ తెలిపారు.

నాయి బ్రాహ్మణ ఆత్మీయ సభలో బుర్ర మధుసూదన యాదవ్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు నియోజకవర్గంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో త్యాగరాజ స్వామి గుడి ఆవరణంలో ఆత్మీయ సభ నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ,కందుకూరు నియోజకవర్గం వైకాపా అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్, సభాధ్యక్షులుగా వల్లూరి కోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ రాష్ట్ర నాయకులు నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తొండమల్లు పుల్లయ్య, తిరుమల తిరుపతి దేవస్థాన బోర్డు మెంబర్ సిద్ధవటం యానాదయ్య,రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సమితి కార్యదర్శి చెరుకూరు చిన్న కాశయ్య, బీసీ నాయకులు మాలకొండయ్య,కందుకూరు పట్టణ వైకాపాపార్టీ మైనార్టీ అధ్యక్షులు రఫీ, కందుకూరు నియోజకవర్గం ఆర్.ఎం.పి సంఘ నాయకులు ద్రోణాదుల చంగయ్య, కందుకూరు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు చింతలపూడి సురేష్ కొంజేటి శ్రీనివాసులు కొచ్చర్ల చిరంజీవి చుండి ఈశ్వరరావు ద్రోణాదుల మాలాద్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బుర్రాతోనే మా పయనం : బొమ్మారెడ్డి తిరుపతి రెడ్డి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :వలేటి వారిపాలెం మండలంలోని అంక భూపాలపురం గ్రామ వైఎసీపీ నాయకులు బొమ్మరెడ్డి తిరుపతిరెడ్డి కందుకూరు వైసీపీ కార్యాలయంలో కందుకూరు నియో జకవర్గ అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో పనిచేయ డానికి అంక భూపాలపురం గ్రామపంచాయతీ వైఎస్సార్ సీపీ నాయకులు ,కార్యకర్తలు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకభూపా లపురం సర్పంచ్ భర్తప్రగడ వెంకటేశ్వర్లు,వైసీపీ నాయకులు చింతలచెరువు నారాయణరెడ్డి, కట్టా హనుమంతరావు పాల్గొన్నారు.

స్తంభాలే మిగిలిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు

విశాలాంధ్ర-కొండాపురం : గ్రామం శుభ్రంగా ఉండడంతోపాటు గ్రామ పంచాయితీలకు అదనపు ఆదాయం అందాలనే లక్ష్యంతో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు ఏర్పాటు చేశారు. గ్రామంలోని ఇండ్ల నుండి సేకరించిన తడి, పొడి వ్యర్థాలతో ఎరువు తయారు చేయడం, ఆ ఎరువులు రైతులకు విక్రయించడం. జరగాలి. అయితే మండలంలోని పార్లపల్లి, గానుగపెంట గ్రామాలలో ఉన్న చెత్త నుండి సంపద కూలిపోయేందుకు సిద్ధంగా ఉంది ఇలా ఉంటే సంపదతయారీ కేంద్రాలు అధికారుల ఉదాహరణతో లక్ష్యం నెరవేరడం లేదు. 2017లో రూ.3.48 లక్షల అంచనా విలువతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి గ్రామీణ హామీ పథకంలో భాగంగా పార్లపల్లి గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పనులను ప్రారంభించారు. 199 పనిదినాలలో 2018లో ఈ పనిని ముగించారు. కొన్నాళ్లపాటు నిర్వహణ సజావుగా సాగింది. తుఫాను సమయంలో ఈదురు గాలులకు తయారీ కేంద్రంపై వేసిన కొన్ని రేకులు ఎగిరిపోయాయి. అధికారులు పట్టించుకోకపోవడంతో మిగిలి ఉన్న రేకులు ఒక్కొక్కటిగా కనుమరుగయ్యాయి.సంపద తయారీ నిలిచిపోయింది. ప్రస్తుతం స్తంభాలు మాత్రమే దర్శనమిస్తున్నాయి. పరిసర ప్రాంతాలన్నీ కంప చెట్లతో కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సంపద తయారీ కేంద్రాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మేము జగనన్న సైనికులం.. మా మద్దతు మీకే మధన్న

కృష్ణ బలిజ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాశం కుమారి కొండయ్య

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : స్థానిక నాంచారమ్మ కాలనీలో ఉన్న వైసిపి సీనియర్ నాయకులు పాశం కొండయ్య, కృష్ణ బలిజ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాశం కుమారి నివా సానికి వెళ్లిన కందుకూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ వారితో ముచ్చటిస్తూ మునుపటి మాదిరిగానే పార్టీలో క్రియాశీలకంగా పనిచేయాలని, మీ గౌరవ ప్రాధాన్యత ఎప్పుడూ వుంటాయని తెలియజేశారు. జగనన్న సామాజిక న్యాయ స్థాపనకు మీరంతా ముందు వుండాలన్నారు. పాశం కొండయ్య స్పందించి మాట్లాడుతూ జగనన్న మాకు ఉన్నతమైన స్థానం కల్పించారు. మానుగుంట మహిధరరెడ్డి అనుంగ శిష్యుడుగా మెలిగాం ఆయన ప్రోద్బలంతో ఈ స్థాయికి ఎదిగామన్నారు. మాజీ కౌన్సిలర్ పాకనాటయ్య జగనన్న పంపిన మీకు మేమంతా కలిసి పనిచేస్తామన్నారు. బుర్రా మధుసూదన్ యాదవ్ కలిసిన వారిలో సచివాలయం కన్వీనర్లు భోగిశెట్టి దత్తాత్రేయ, పాశం భూపతి, పసుపులేటి పెంచలయ్య నడిగంటి రమేష్, పసుపులేటి శివయ్య, పసుపులేటి బ్రహ్మయ్య (సత్యకీర్తి) ఎర్రబల్లి నరశింగరావు, పసుపులేటి నాంచారయ్య, బుర్రెడ్డి ,భోగిశెట్టి శేషయ్య, పాశం రాజా, పసుపులేటి వేణు, పసుపులేటి బాబు, భోగిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు. తేనీటి విందు స్వీకరించారు.

వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని కలిసిన కాపు సంక్షేమ నేతలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని కలిసిన నెల్లూరు జిల్లా కాపు సంక్షేమసేన నాయకులు నెల్లూరు టీడీపీ-జనసేన- బీజేపీ కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేమి రెడ్డి ప్రశాంతిరెడ్డిని నెల్లూరు జిల్లా కాపు సంక్షేమ సేన అధ్యక్షులు డా. సుధా మాధవ్ ఆధ్వర్యంలో పలువురునాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. నెల్లూరులోని విపిఆర్ నివాసానికి చేరు కున్న వారుఘనంగా సత్కరించారు. ఎన్నికల్లో కోవూరు నియో జకవర్గఎమ్మెల్యేగావేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని తప్పకుండా గెలిపించు కుంటామని స్పష్టంచేశారు. కార్యక్రమంలో వెంగలశెట్టి కళ్యాణి, సుసర్లహరి, దామాభాను తదితరులుపాల్గొన్నారు.

మన్నెమాల ఉత్తర క్రయల్లో మంత్రి కాకాణి

విశాలాంధ్ర- మను బోలు :మనుబోలు మండలం గురువింద పూడి గ్రామ వైకాపా సీనియర్ నాయకులు మన్నెమాల సుధీర్ రెడ్డి తండ్రి చెంచు కృష్ణారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే, ఈ క్రమంలో బుధవారం ఆయన ఉత్తర క్రియలు గ్రామంలోని తన నివాసంలో నిర్వహించారు. ఈ ఉత్తర క్రియలకు మంత్రి కాకాని పాల్గొని ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయనతోపాటు ఎంపీపీ వజ్రమ్మ, మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, ఎడం మల్లికార్జున్ రెడ్డి, శ్రీహరి రెడ్డి ,ఓసూరయ్య, బందెల వేణుగోపాల్, కో ఆప్షన్ సభ్యులు నాగూర్ భాష, చందలూరు శ్రీనివాసులు, కసుమూరు పెంచలయ్య, తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

4వ డివిజన్ లో వైసీపీ ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరంలోని 4వ డివిజన్ శ్రీనివాసనగర్, తదితర ప్రాంతాలలో నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎండి.ఖలీల్అహ్మద్ గారు ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అనీల్‌కుమార్ గారి ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో మైపాడు రోడ్డును 4 లైన్ల రోడ్డుగా నిర్మించారని, అలాగే జాఫర్‌సాహెబ్ కాలువకు రీటైనింగ్ వాల్, అలాగే ప్రతి వీధిలో సిమెంటు రోడ్లు, డ్రెయిన్లు వేసి ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో ప్రభుత్వం తరఫున సంక్షేమ పథకాలు అందిన నేపథ్యంలో ప్రతి ఇంటికి వెళ్ళి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలపరచి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి గారిని, నగర నియోజకవర్గ అభ్యర్థి అయిన నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోలంరెడ్డి లక్ష్మీప్రత్యూష, ఓబిలి రవిచంద్ర, వైఎస్ఆర్‌సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధిపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు మండలం మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మోపాడు యం పి యు పి స్కూలు మరియు మదన గోపాలపురం ఎస్ టి కాలనీ లో జిల్లా లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీ బి ఆఫీసర్ డాక్టర్ ఎస్ కే ఖాదర్ వలీ ఆదేశాల మేరకు ఈనెల మార్చి 24వ తేదీన జరగబోవు ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా క్షయ వ్యాధి అవగాహన కార్యక్రమాలు జరిపించడం అయినది. ఈ సందర్భంగా మాచవరం వైద్యాధికారిణి డాక్టర్ ఎస్ డి.జువేరియా భాను మాట్లాడుతూ రెండు వారాలకు మించిన దగ్గు జ్వరం , ఆకలి లేకపోవడం , గడచిన మూడు నెలల కాలంలో బరువు తగ్గడం , దగ్గినప్పుడు కళ్ళె లో రక్తపు చారలు పడడం వంటివి లక్షణాలు గల వారు దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి కళ్లె పరీక్ష చేయించుకోవాలని తెలిపారు . క్షయ వ్యాధిగ్రస్తుడు దగ్గినప్పుడు , తుమ్మినప్పుడు సన్నని తుంపర్ల ద్వారా సూక్ష్మ క్రిములు ఇతరులకు వ్యాధి వ్యాపించే అవకాశం ఉందని తెలిపారు . ఇదే కార్యక్రమంలో భాగంగా మదన గోపాలపురం ఎస్ టి కాలనీ నందు గ్రామ ప్రజలకు టీ బి వ్యాధి గురించి అవగాహన కార్యక్రమం చేపట్టడమైనది . ఈ కార్యక్రమంలో టీ బి సూపర్వైజర్ కే. శ్రీమన్నారాయణ హెల్త్ సూపర్వైజర్ యం. శ్రీనివాసరావు , ఏఎన్ఎంలు , ఎం ఎల్ హెచ్ పి లు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే పర్యావరణంపై అవగాహన

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు గౌరవరం గ్రామంలో నిర్వహిస్తున్నస్పెషల్ క్యాంప్‌లో భాగంగా మూడవరోజు అవేర్నెస్ ఆన్ ఎన్విరాన్మెంట్ అండ్ ప్లాస్టిక్ బ్యాగ్ నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డితెలిపారు ఈసం దర్భంగావారు మాట్లాడుతూ మూడవరోజు గ్రామంలోప్లాస్టిక్ బ్యాగులను నివారిద్దాం గుడ్డసంచులనే వాడదాంఅంటూ ర్యాలీ నిర్వహించినట్లు వారు తెలిపారు. ప్లాస్టిక్ వాడకంవల్ల అనర్థాలను గ్రామప్రజలకు వివరించారు. తదనంతరం ఎకో ఫ్రెండ్లీ బ్యాగులను గ్రామస్తులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ రాధిక అంగన్వాడీటీచర్ మల్లేశ్వరి సచివా లయం సిబ్బంది ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఏ కిరణ్ కుమార్ ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు గురైన గుడ్లూరు మండల వాసులను పరామర్శించిన బుర్రా మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-గుడ్లూరు : మండలంలోని చెమిడిద పాడు , పొట్లూరి గ్రామాలకు చెందిన వైయస్సార్ కార్యకర్తలు పలు రోడ్డు ప్రమాదాలకు గురయిన్నారు. సమాచారం తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ తక్షణమే స్పందించి హుటాహుటిన వారి స్వస్థలాలకు వెళ్ళి పరామర్శించి ఆపదలో అండగా వుంటామని భరోసా కల్పించారు వారి కుటుంబాలకు ఆదుకునేందుకు ప్రభుత్వం ద్వారా కృషి చేస్తానని హామీ ఇచ్చారు . అదేవిధంగా నాకు చేతనైన సహాయం అందిస్తామని అన్నారు. ముందుగా పోట్లూరు గ్రామం ఎస్టీ కాలనీకి చెందిన పోట్లూరి ముసలయ్య బైక్ ప్రమాదంలో మరణించినారు. ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే గ్రామానికి చెందిన కాపులూరి చిన్న కొండయ్య ఆటో ప్రమాదంలో గాయపడి ఇంటి దగ్గర మంచానికి పరిమితం అయ్యారు వారిని పరామర్శించి మనోధైర్యం తెలిపారు. అదే మండలం చెమిడిద పాడు గ్రామం ఎస్టీ కాలనీకి చెందిన పోట్లూరి శ్రీరాములు ఇటీవల బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వైద్యం అనంతరం ఇంటి వద్దనే ఉండటం జరిగింది ఈ విషయాన్ని తెలుసుకున్న బుర్రా మధుసూదన్ యాదవ్ యస్టీ కాలనీకి వెళ్ళి మంచంలో లేవలేక బాధపడుతున్న శ్రీరాములను ఆప్యాయంగా పలకరించి తోడుగా నీడగా వుంటామని భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా మండల గ్రామ వైయస్సార్ సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి మాట్లాడటం జరిగింది.

విష్ణు ఆలయంలో ఏకాదశి ప్రత్యేక పూజలు..భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర- మనుబోలు : మను బోలులో వెలసిన విష్ణు దేవాలయంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ అర్చకులు హనుమా చార్యులు శ్రీదేవి భూదేవి సమేత చెన్న కేశవ స్వామికి పంచామృత అభిషేకాలు సాంప్రదాయపద్ధంగా వేదమంత్రోచనంతో నిర్వహించారు.అనంతరం స్వామి వారికి నూతన పట్టు వస్త్రాలతో పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు.భక్తులకు మధ్యాహ్నం భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాలను నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి స్వర్గీయ కలికి వెంకటసుబ్బారెడ్డి జ్ఞాపకార్థంతో వారి భార్య లక్ష్మీదేవమ్మ కుమారుడు కలికి వినీల్ రెడ్డి కోడలు వైష్ణవి ఉభయ దాతలుగా వ్యవహరిం చారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

బ్రహ్మోత్సవాలలో శ్రీవారికి భూరివిరాళాలు

విశాలాంధ్ర-బిట్రగుంట: అతి ప్రాచీన చరిత్ర కలిగి 11వ శతాబ్దంలో చోళ రాజులచే నిర్మించబడి నారదమునిచే ప్రతిష్టిం చబడిన బిలకూటక్షేత్ర ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సంద ర్భంగా పలువురు దాతలు స్వామివారికి భూరి విరాళాలు సమర్పించారు. బ్రహ్మోత్సవాలలో రెండవ రోజైన బుధవారం ఆలయ పాలక మండలి చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి పర్యవేక్షణలో హరిత క్యాటరింగ్ సర్వీస్ నెల్లూరుకు చెందిన నటుకుల సుబ్బారావు స్వామివారికి రాగిపై బంగారుతాపడం చేయించిన కిరీటం కర్ణపత్రాలు శంకుచక్రాలతో పాటు సహస్రకాసులమాల పొగడమాల వక్షస్థలపతకాలు సమర్పించారు కావలికి చెందిన మరోహక్తుడు దేవరకొండ శ్రీనివాసులు స్వామివారికి ఐదు తలల చిన్న శేష వాహనాన్ని సమర్పించాడు పై కార్యక్రమంలో ఆలయ ఆస్థాన పండితులు కార్యనిర్వహణాధికారి రాధాకృష్ణ బెజ్జం వేణుగోపాల్ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి నూకసాని శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగ కూడదు- డిఎస్‌పి వెంకటరమణ

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలుమండలం కొండబిట్రగుంటలో ఈనెల 19 నుంచి 25 వరకు జరుగు శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో వేలాదిగా పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు కావలి డిఎస్పి వెంకటరమణ సూచించారు. బుధవారం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఆయన పోలీసు దేవస్థానం అధికారులతో మాట్లాడుతూ భక్తుల భద్రత సౌకర్యాల విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరు ప్రయత్నించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ముఖ్యంగా బ్రహ్మోత్సవాలకు వచ్చే మహిళలు అప్రమత్తంగా మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిట్రగుంట ఎస్సై భోక్యానాయక్ కార్యనిర్వహణాధికారి రాధాకృష్ణ, తాసిల్దార్ వెంకటరత్నం సిబ్బంది తదితరులు ఉన్నారు.